ప్రజాశక్తి
బుధవారం 3 జనవరి 2024
5
శ్రీ సత్యసాయి





తహశీల్దార్ కార్యాలయంలో ఆందోళన చేస్తున్న సిపిఎం, వ్యకాసం నాయకులు

వైసిపిలో కొత్త సమన్వయకర్తలు

మూడు అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాలకు ప్రకటన

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

వైసిపి కొత్త సమన్వయకర్తల రెండో జాబితాను విడుదల చేసింది. ఇందులో ఉమ్మడి అనంతపురం జిల్లాకు సంబంధించి మూడు అసెంబ్లీ, రెండు పార్లమెంటు నియోజకవర్గాలకు సమన్వయకర్తలను ప్రకటించారు. తాడేపల్లిలో విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ మంగళవారం రాత్రి జాబితాను ప్రకటించారు.

మార్పులు-చేర్పులిలా...

కొత్త జాబితా ప్రకారం హిందూపురం పార్లమెంటు, కదిరి అసెంబ్లీ నియోజకవర్గాలకు కొత్త వారిని తీసుకురాగా, తక్కిన స్థానాలకు పాత నేతలను కొత్త స్థానాలకు మార్చారు. హిందూపురం పార్లమెంటుకు జె.శాంతమ్మను నియమించారు. ఈమె మంగళవారం మధ్యాహ్నం వైసిపిలో చేరగా రాత్రికి ఆమెను హిందూపురం పార్లమెంటు సమన్వయకర్తగా నియమించారు. కర్నాటకలో బిజెపి నాయకురాలిగానే కాకుండా ఎంపీగానూ ఈమె పనిచేశారు. ఈమె బిజెపి మాజీ మంత్రి శ్రీరాములు సోదరి కావడం గమనార్హం. ఈమెను ఇక్కడ పార్లమెంటు సమన్వయకర్తగా నియమించడంతో హిందూపురం పార్లమెంటు సభ్యులు గోరంట్ల మాధవ్ సీటు గల్లంతయ్యింది. ఇక పెనుకొండ ఎమ్మెల్యేగానున్న



శంకర్‌నారాయణ (అనంతపురం పార్లమెంట్)



జె.శాంతమ్మ (హిందూపురం పార్లమెంట్)



ఉషశ్రీచరణ్ (పెనుకొండ అసెంబ్లీ)



తలారి రంగయ్య (కళ్యాణదుర్గం అసెంబ్లీ)



మక్బుల్ అహ్మద్ (కదిరి అసెంబ్లీ)

శంకరనారాయణను అనంతపురం పార్లమెంటు సమన్వయకర్తగా మార్చారు. నిన్నటి వరకు ఆయన సత్యసాయి జిల్లా అధ్యక్షులుగానూ ఉన్నారు. ఆయన్ను అనూహ్యంగా అనంతపురం పార్లమెంటుకు తీసుకు వచ్చారు. ఇక అనంతపురం పార్లమెంటు సభ్యులుగానున్న తలారి రంగయ్యను కళ్యాణదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించారు. అక్కడి నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి ఉషశ్రీచరణ్‌ను పెనుకొండ అసెంబ్లీ సమన్వయకర్తగా మార్చారు. తనను పెనుకొండ సమన్వయకర్తగా నియమించనున్నట్టు కొద్ది రోజుల క్రితమే ఆమె ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డికి ఈసారి అవకాశం లేనట్టుగానే కనిపిస్తోంది. ఆయన స్థానంలో మక్బుల్ అహ్మద్‌ను నియమించారు. రెండో జాబితా ప్రకారం చూస్తే హిందూపురం పార్లమెంటు సభ్యులు గోరంట్ల మాధవ్, కదిరి ఎమ్మెల్యే సిద్దారెడ్డిలిద్దరూ సిట్టింగ్ స్థానాలను పోగొట్టుకున్న ట్టుయింది.

తక్కిన వారిలో టెన్షన్ మొదలు

రెండో జాబితా వెలువడటం ఇందులో మూడు అసెంబ్లీ, రెండు పార్లమెంటు స్థానాల్లో మార్పులుండటంతో తక్కిన వారిలోనూ టెన్షన్ నెలకొంది. ఇక ఉమ్మడి అనంతపురం జిల్లాలో 11 అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. రెండు, మూడు మినహా తక్కిన అన్ని స్థానాల్లోనూ మార్పులుం టాయని ప్రచారం వైసిపలో నడుస్తోంది. ఈ నేపథ్యంలో వచ్చే జాబితాల్లో ఎవరెవరి పేర్లు వస్తాయన్నది సర్వత్రా ఆసక్తి, ఉత్కంఠత నెలకొంది. అన్ని స్థానాల్లోనూ దాదాపు సంక్రాంతిలోపు వైసిపి అధిష్టానం ప్రకటించే సూచనలు కనిపిస్తున్నాయి. సమయం కూడా తక్కువగా ఉండటంతో నేతల్లోనూ గుబులు రేగుతోంది. సీటు దక్కుతుందా లేదా అన్న టెన్షన్ తక్కిన వారిలో నెలకొంది.

హైకోర్టు చెప్పినా స్పందించరా..?

◆పేదలందరికీ ఇళ్ల పట్టాలివ్వాల్సిందే..

◆సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్

ప్రజాశక్తి -పెనుకొండ

పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసినా అధికారులు దానిపై స్పందించరా అంటూ సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ ప్రశ్నించారు. పెనుకొండ పట్టణంలో ఇళ్లు లేని పేదలకు తక్షణం ఇంటి పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద వ్యకాసం జిల్లా సహాయ కార్యదర్శి గంగాధర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ పెనుకొండలో అర్హులైన నిరుపేదలందరికీ ఇళ్ల పట్టాలు మంజూరు చేయాలని హైకోర్టు తీర్పును వెలువరించిందన్నారు. దీనిని అమలు చేయకుండా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. హైకోర్టు తీర్పును అనుసరించి దరఖాస్తు చేసుకున్న 190 మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని, లేకుంటే దీనిపై మళ్లీ హైకోర్టును ఆశ్రయిస్తామన్నారు. సమస్యను వినేందుకు అధికారులెవరూ బయటకు రాకపోవడంతో పేదలతో కలిసి డిప్యూటీ తహశీల్దార్ గదిలోకి వెళ్లి బైటాయించారు. పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని నినాదాలు చేశారు. స్పందించిన తహశీల్దార్ వారివద్దకొచ్చి మాట్లాడారు. వెంటనే సర్వే చేయించి పేదలకు పట్టాలు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా నాయకులు హరి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పెద్దన్న, జిల్లా నాయకులు నారాయణ, వెంకట రాముడు, తిప్పన్న, సిపిఎం మండల కమిటీ సభ్యులు ఉత్తప్ప, కిష్టప్ప, నరసింహులు, పట్టణ వ్యవసాయ కార్మిక సంఘం మహిళ నాయకురాలు జయంతి, మణి, దివ్యభారతి, షబానా పేదలు పాల్గొన్నారు.

స్పృహతప్పి పడిపోయిన మహిళ

ఆందోళన సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో ఓ మహిల స్పృహతప్పి కిందపడిపోయింది. కోణాపురం గ్రామానికి చెందిన కొల్లమ్మ అనే మహిళ ఒక్కసారిగా కిందపడింది. దీంతో వెంటనే 108కు ఫోన్ చేశారు. 108 సిబ్బంది కార్యాలయంలోనే ఆమెకు ప్రథమ చికిత్స అందించారు.



లేపాక్షిలో దున్నపోతుకు వినతిపత్రం ఇచ్చి నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీలు

స్పందించే వరకూ సమ్మె..!

ప్రభుత్వ తీరుపై అంగన్‌వాడీల ఆగ్రహం

తమ న్యాయమైన సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి స్పందించేంత వరకు సమ్మెను కొనసాగిస్తామని అంగన్‌వాడీలు స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె మంగళవారం 22వ రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా ఆయా మండల కేంద్రాల్లో వినూత్నంగా అంగన్‌వాడీలు నిరసనలు చేపట్టారు. అందులో భాగంగా పలు ప్రాంతాల్లో దున్నపోతులకు వినతిపత్రాలు అందించారు. బుధవారం నాడు జిల్లా కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని అంగన్‌వాడీలు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో మంగళవారం సాయంత్రం నుంచే పోలీసులు సిఐటియు, అంగన్‌వాడీ యూనియన్ నాయకులను ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు చేశారు.

వార్త 6లో

నేటి నుంచి ఆర్థిక బకాయిల కోసం యుటిఎఫ్ ఆందోళన

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

ఉద్యోగ ఉపాధ్యాయులకు 1 వ తేదీనే వేతనాలు చెల్లించాలని పెండింగ్ బకాయి లను వెంటనే విడుదల చేయాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో బుధవారం నుంచి దశలవారీగా ఆందోళన కార్యక్రమాలు ర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ నాయకులు తెలిపారు. ఈ మేరకు వారు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఉద్యోగులకు, ఉపాధ్యాయులకుఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలన్నారు. యుటిఎఫ్ దశల వారి పోరాటంలో భాగంగా జనవరి 3 వ తేదీన ఉదయం 10 గంటల నుండి అన్ని జిల్లా కేంద్రాలలో 12 గంటల ధర్నా నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ శ్రీ సత్య సాయి జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శెట్టిపి జయ చంద్రా రెడ్డి, సుధాకర తెలిపారు. అప్పటికీ ప్రభుత్వ స్పందించకపోతే విజయవాడలో జనవరి 9 ,10 తేదీలలో 36 గంటల పాటు ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి చేస్తున్న ఈ దశలవారీ పోరాటంలో ఉద్యోగ ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

ఆసుపత్రి నూతన భవన నిర్మాణ పనుల పరిశీలన

ధర్మవరం టౌన్ : పట్టణంలోని పోతుకుంట రోడ్డు సమీపాన గల చేసిన నూతన ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి భవన నిర్మాన పనులను స్థానిక ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. పెండింగ్ పనులను పది రోజుల లోపల పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ ఆసుపత్రి భవనం 12 కోట్ల 60 లక్షల రూపాయలతో నిర్మాణం అవుతుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నజీర్ మాట్లాడుతూ ఈ నూతన ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ప్రసవాలు, గర్భిణీ స్త్రీలకు వైద్య చికిత్సలు, నవజాత శిశువుల సంరక్షణ తదితర వాటికి వైద్య చికిత్సలు నిరంతరంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ లక్ష్మీకాంతరెడ్డి, డీఈ చెన్నారెడ్డి, కాంట్రాక్టర్, వైసిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ఉరితాళ్లతో నిరసన తెలుపుతున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు

సిఎం స్పందించకుంటే.. ఉరే గతి..!

ఉరితాళ్లతో ఎస్ఎస్ఏ ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి- పుట్టపర్తి రూరల్

ఇచ్చిన వాగ్దానం మేరకు ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎస్-ఎస్ఏ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులందరినీ రెగ్యులరైజ్ చేయకపోతే తమకు ఉరేగతి అని ఎస్ఎస్ఎ ఉద్యోగులు నిరసన తెలిపారు. అపరిష్కృత సమస్యల పరిష్కారం కోరుతూ సమగ్ర శిక్షా అభియాన్ కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు పుట్టపర్తి ఆర్డీవో కార్యాలయం చేపట్టిన సమ్మె మంగళవారం 14వ రోజుకు చేరుకున్నాయి. ఎస్ఎస్ఎ ఉద్యోగులు మెడలో ఉరితాళ్లు వేసుకుని సామూహిక ప్రభుత్వానికి నిరసన తెలిపారు. తమను రెగ్యులరైజ్ చేయాలని, లేకపోతే చావేగతి అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. 'మా సమస్యలు అయినా తీర్చండి లేదా మమ్మల్ని ఒకేసారి ఉరి తియ్యండి ' అని నినాదాలు చేశారు. తమ సమస్యలు పరిష్కరించే దాకా సమ్మె విరమించబోమని వారు తెగేసి చెప్పారు. బుధవారం నుంచి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. తామేమి ప్రభుత్వాన్ని గొంతెమ్మ కోర్కెలు కోరలేదని, ఉద్యోగ భద్రత, కనీస వేతనం, హెచ్ఆర్ పాలసీ మాత్రమే అడుగుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా అధ్యక్షులు ఓబిరెడ్డి, రామన్న, నాగరాజు, ఓబులేసు, రూపాదేవి, శ్రీలత, హేమావతి, అనిత, శ్రీనివాసులు, ఆనంద్, ప్రసాద్ రాజశేఖర్, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు మోడల్‌పేపర్ పుస్తకాలు అందజేత

ప్రజాశక్తి - కదిరి టౌన్

హార్ట్ టూ హెల్ప్ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో దాతలు సహకారంతో ప్రభుత్వ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 35 మంది విద్యార్థులకు పదోతరగతి మోడల్ పేపర్ పుస్తకాలను అందజేశారు. ఈ మేరకు వారు మాట్లాడుతూ దాత బ్రహ్మ సహకారంతో యుటిఎఫ్ రూపొందించిన మోడల్ టెస్ట్ పేపర్లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి డి శ్రీనివాసులు, ప్రిన్సిపల్ శ్రీ వెంకటరమణ నాయక్, ఉపాధ్యాయులు మధుసూదన్, పవన్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పట్టవా..?

ప్రజాశక్తి - పెనుకొండ

నగర పంచాయతీ పారిశుధ్య కార్మికులకు ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఇంతియాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు 8వ రోజు నిరవధిక సమ్మెను నగర పంచాయతీ కార్మికులు కొనసాగించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, మండల కార్యదర్శి బాబావలి, చిలమత్తూరు సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, వెంకటేష్, నగర పంచాయతీ కార్మికుల యూనియన్ నాయకులు చిన్న వెంకటేష్, రిక్షా నర్సింహులు, తిప్పన్న ,నరసింహులు, ముత్యాలు, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె ఎనిమిదో రోజుకు చేరుకుంది. మంగళవారం కదిరి మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కార్మికులు అర్ధ నగ్నంగా నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఎనిమిది రోజుల నుంచి మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరైంది కాదన్నారు. రోజు రోజుకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాంటాక్ట్, అవుట్ సోర్సు ఎడివిటిఇచ్‌ఛార్జి చేతుల మీదుగా వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల పట్ల సానుకూలత చూపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు బాలకృష్ణ, జనార్ధన, చెన్నకృష్ణ, రాజు, నరసింహమూర్తి, సూరి, సిఐటియు నాయకులు జగన్మోహన్, బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

మడకశిర రూరల్ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ప్రైవేట్ వ్యక్తులతో పని చేయించుకోవడానికి ట్రాక్టర్ తో బయటకు తీసుకెళుతుండగా మున్సిపల్ కార్మికులు ట్రాక్టర్ చక్రాలు కింద పడుకుని అడ్డుకున్నారు. ఈసందర్భంగా మున్సిపల్ కార్మికులు ఎల్లమ్మ బాలకృష్ణ మాట్లాడుతూ 8 రోజులుగా కార్మికులు నిరసనలు చేపడుతున్నా అధికారులు పట్టించుకోలేదన్నారు. పైగా మడకశిరలో అధికారులు మాత్రం బయట వ్యక్తులతో పని చేయించుకోవడానికి ట్రాక్టర్ తో బయటికి తీసుకెళుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి బెదిరింపులకు భయపడమని తమ న్యాయమైన కోర్కెలు నెరవేరే వరకు సమ్మెను కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి రామాంజనేయులు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు

ధర్మవరం టౌన్ :మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించక పోతే సమ్మెను ఉధతం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి ఇఎస్. వెంకటేశ్ హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం 8వ రోజు కొనసాగింది. ఈసందర్భంగా సమ్మె శిబిరం వద్ద వెంకటేశ్ మాట్లాడుతూ సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రోడ్డుపై సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి అయూబ్‌ఖాన్, మున్సిపల్ కార్మికసంఘం గౌరవసలహాదారులు పెద్దక్క, వెంకటేశులు, నాయకులు చెన్నకేశవులు, లక్ష్మీఓబుళేసు, ప్రసాద్, ముకుందా, అవుట్‌సోర్సింగ్ విభాగపుఉద్యోగ కార్మికసంఘం నాయకులు అడ్రామహేశ్, బొగ్గునాగరాజు, సాకే బాబు, అనిల్‌కుమార్, దాసరిసురేశ్, అంకే పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

పుట్టపర్తి అర్బన్ : తమ సమస్యలు పరిష్కరించాలంటూ మున్సిపల్ కార్మికులు ఒంటి కాలిపై నిలబడి నిరసన తెలియజేశారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ఒంటి కాలిపై నిలబడి ముఖ్యమంత్రి తమ గోడును పట్టించుకోవాలని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య, ఇంజనీరింగ్ కార్మికులు, నాయకులు నాగార్జున, గోవిందు, నరసింహులు, రామయ్య, పెద్దన్న, సరోజమ్మ, రామక్క, వెంకటలక్ష్మి, అనిత, దొడ్డప్ప తదితరులు పాల్గొన్నారు.

హిందూపురం : రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికులు చేస్తున్న సమ్మె పట్ల రాష్ట్ర ప్రభుత్వం చూసి చూడనట్లుగా వ్యవహరించడాన్ని సిఐటియు తీవ్రంగా ఖండిస్తోందని సిఐటియు, టిడిపి నాయకులు అన్నారు. మున్సిపల్ కార్మికులు చేపట్టిన రాష్ట్ర నిరవధిక సమ్మె 8వ రోజులో భాగంగా మంగళవారం పట్టణంలోని మున్సిపల్ కార్యలయం ముందు ఉన్నా బైపాస్ రోడ్డులో పారిశుద్ధ్య కార్మికులు సమ్మె చేపట్టారు. ఉదయం మస్టర్ పాయింట్లు, పారిశుద్ధ్య వాహనాలు బయటకు రాకుండా కార్మికులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున, జగదీష్, టిడిపి పట్టణ అధ్యక్షులు రమేష్ కుమార్, అధికసఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

కార్మికులపై కమిషనర్ దురుసు ప్రవర్తన

8 రోజులుగా పారిశుధ్య కార్మికులు ఆందోళన చేస్తుండడంతో పట్టణంలో పారిశుధ్య అస్తవ్యస్తంగా మారింది. అయితే ప్రజలు వేసిన చెత్తను కార్మికులే వేశారని ఆరోపిస్తు కమిషనర్ ప్రమోద్ కుమార్ కార్మిక సంఘం నాయకులపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. దీంతో కార్మికులు సైతం ప్రజల వద్దకు వెళ్లి అడగాలని ఎవరు వేశారో తెలుస్తోందని ఘాటుగా సమాధానం ఇచ్చారు. దీంతో అక్కడి ప్రజలను కమిషనర్ ప్రశ్నించగా చెత్త బండ్లు రాకపోవటంతో తామే రోడ్డుపై చెత్త వేశామని చెప్పారు.



పెనుకొండలో సమ్మెలో పాల్గొన్న కార్మికులు, నాయకులు



ధర్మవరంలో రోడ్డుపై సహపంక్తి భోజనాలు చేస్తున్న నాయకులు, కార్మికులు

తప్పుల్లేని ఓటరుజాబితాను తయారు చేద్దాం

జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాశక్తి-హిందూపురం

నియోజకవర్గ వ్యాప్తంగా ఫారం 6, 7. 8ల ధరఖాస్తులను వేగవంతంగా పూర్తి చేసి తప్పులు లేని ఓటరు జాబితను సిద్ధం చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్, నియోజక వర్గ ఎన్నికల అధికారి అభిషేక్ కుమార్ అధికారులను అదేశించారు. మంగళవారం స్థానిక తహశీల్దార్ కార్యలయంలో అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహంచారు. అనంతరం వివిధ ధరఖాస్తులపై చర్చించారు. అనంతరం కార్యాలయ ఆవరణంలో ఏర్పాటు చేసిన ఈవిఎం ప్రదర్శన కేంద్రంను తనిఖీ చేశారు. అదే విధంగా పట్టణ, రూరల్ మండల వ్యాకప్తంగా వివిధ పోలింగ్ కేంద్రాలను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ స్వర్ణలత, లేపాక్షి, చిలమత్తూరు మండల తహశీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్

ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడతను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ కోరారు. మంగళవారం నాడు మండలం పరిధిలో చెలివెందుల గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జాయింట్ కలెక్టర్ పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ స్వర్ణలత, ఎంపిడిఓ నరేంద్ర కుమార్, ఎఓ కుళ్లయిప్ప, సర్పంచు ఉపేంద్ర కుమార్ రెడ్డి, వైద్యులు షిఫా, మంజునాథ్, నీరజాతో పాటు వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

టిడిపిలో పలువురు చేరిక



కందికుంట సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపి మద్దతుదారులు

ప్రజాశక్తి-కదిరి టౌన్

తలుపుల మండలానికి చెందిన పలువురు వైసిపి నాయకులు, కార్యకర్తలు టిడిపిలో చేరారు. ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకట ప్రసాద్ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ మేరకు కందికుంట వారికి పార్టీ కండువా వేసి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తలుపులు మండలం చెందిన టిడిపి నాయకులు పాల్గొన్నారు.

పెన్షన్ రూ.3వేలు చారిత్రాత్మకం

మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

దేశంలో అత్యధికంగా పింఛన్‌ను రూ.3 వేలు ఇవ్వడం చారిత్రాత్మకమైన విషయం అని ధర్మవరం మున్సిపల్ ఛైర్‌పర్సన్ కాచర్ల లక్ష్మి తెలిపారు. మంగళవారం నాడు కొత్తపేట 37వ వార్డు 32వ సచివాలయం పరిధిలో సచివాలయాల కన్వీనర్ చందమూరి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే.. ధర్మవరం నియోజకవర్గానికి కేతిరెడ్డి ఎమ్మెల్యేగా ఎందుకు కావాలంటే అనే కార్యక్రమంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్‌పర్సన్ మాట్లాడుతూ వైసిపి పాలనీలో రాష్ట్రంలో పారదర్శక పాలన కొనసాగుతోందని చెప్పారు. సచివాలయాల కన్వీనర్ చందమూరి నారాయణ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో దళారీ వ్యవస్థ లేకుండా చేసిన ఏకైక ముఖ్య మంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ధర్మవరం నియోజకవర్గం అభివద్ధి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అహర్నిశలూ కృషి చేస్తున్నారన్నారు. మరోసారి కేతిరెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ వేముల జయరాంరెడ్డి, పట్టణ అధ్యక్షులు కోటిరెడ్డి బాల్‌రెడ్డి, కౌన్సిలర్ చింతా ఎల్లయ్య, ఇన్‌ఛార్జులు చాంద్‌భాషా సిఇఒ సుజాత, గోపాల్, చేనేత నాయకులు జింకా కంబగిరి, తాతయ్య, బొమ్మ హరి పాల్గొన్నారు.



వై ఎపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులు

అండగా ఉంటా : మాజీ ఎమ్మెల్యే

అమరాపురం : టిడిపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే ఈరన్న అన్నారు. జనవరి ఒకటవ తేదీన తన పుట్టినరోజు సందర్భంగా తనకు శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ కృతజ్ఞతలు చెబుతున్నానని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మడకశిర నియోజకవర్గంలో విజయకేతనం ఎగరవేస్తుందని ఆయన జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు ఉగ్ర నరసింహ, దయానంద,డాక్టర్ సునీల్, డిఎల్ఆర్ హనుమంతరాయప్ప, తమ్మదేపల్లి హనుమంతరాయ, జయరామప్ప, బుజ్జి, తిమ్మారెడ్డి, శివన్న, తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీలపై బెదిరింపులు తగదు



చిలమత్తూరులో దున్నపోతుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, అంగన్వాడీలు



పుట్టపర్తిలో ఆందోళన వ్యక్తం చేస్తున్న ఇఎస్ వెంకటేష్, అంగన్వాడీలు



పెనుకొండలో దున్నపోతుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, అంగన్వాడీలు

ప్రజాశక్తి - చిలమత్తూరు

అంగన్వాడీలను బెదిరించే చర్యలను ఉపసంహరించుకోవాలని సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. ఈసందర్భంగా ఓబులు మాట్లాడుతూ గతంలో కార్మికులను బెదిరించిన ప్రభుత్వాలు కళ్లముందే నిర్వీర్యం అయ్యాయని గుర్తు చేశారు. అంగన్వాడీలకు ఇచ్చిన హామీని అమలు చేయక పోగా జనవరి 5 తర్వాత విధులకు హాజరు కాకపోతే కఠిన చర్యలు ఉంటాయని బెదిరింపులకు పూనుకోవడం దారుణమన్నారు. అంగన్వాడీలు కనీస వేతనాలే అడిగారని అన్నారు. ప్రభుత్వ తీరు దున్నపోతు మీద వర్షం పడినట్టు ఉందన్నారు. అందుకే దున్నపోతుకి వినతిపత్రం అందజేస్తున్నామని అన్నారు. ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి అంగన్వాడీల న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యకాసం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, లక్ష్మినారాయణ, అంగన్వాడీ సంఘం నాయకులు శోభమ్మ, పద్మావతి, రామతులసి, ఈశ్వరమ్మ, బృందమ్మ, శారద, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

సోమందేపల్లి : మండలంలోని అంగనవాడీలు 22వ రోజైన మంగళవారం తమ సమ్మెను కొనసాగించారు. ఈసందర్భంగా అంగన్వాడీలు దున్నపోతుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్, అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి శ్రీదేవి, సెక్టార్ లీడర్లు నాగమణి, చంద్రకళ, నాగరత్న, ప్రమీల, అంగన్వాడీలు పాల్గొన్నారు

నంబులపూలకుంట : తమ సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు నిరవధిక సమ్మె కొనసాగించారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించి తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాగరాజు, అంగనవాడీ యూనియన్ నాయకురాలు వకుల, అధికసంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు.

నల్లచెరువు : నిరవధిక సమ్మెలో భాగంగా అంగన్వాడీలు చేస్తున్న సమ్మె మంగళవారానికి 22వ రోజుకు చేరుకుంది. ఈసందర్భంగా వారు దున్నపోతుకు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు రామకృష్ణ, రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీరాములు, వ్యవసాయ కార్మిక సంఘం రమేష్, అంగన్వాడీ యూనియన్ నాయకులు పద్మావతి, సరస్వతి, వివిధ గ్రామాలకు చెందిన అంగన్వాడీలు పాల్గొన్నారు.

పుట్టపర్తి రూరల్: పుట్టపర్తి ఐసిడిఎస్ కార్యాలయం ముందు అంగన్వాడీలు 22వ రోజు మంగళవారం సమ్మె కొనసాగించారు. ఈ సందర్భంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి వద్ద సత్య సాయి బాబా దేవాలయానికి వెళ్లి, అంగన్వాడీల సమస్యలు పరిష్కరించే మనసు ముఖ్యమంత్రికి ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ సందర్భంగా శిబిరంలో గంటపాటు నిలబడి మౌనంగా నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం అంగన్వాడీల సమ్మెపై అల్టిమేట్ జారీ చేసిందని అన్నారు. ఇది దుర్మార్గమన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా బుధవారం కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపట్టనున్నామని చెప్పారు. ప్రభుత్వం దిగి రాకపోతే చలో విజయవాడ కార్యక్రమం చేపడ తామని సీఎం క్యాంపు కార్యాలయం ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయ కులు అంజి, ప్రాజెక్ట్ అధ్యక్ష కార్యదర్శులు సుజాత, నాగమణి, సెక్టార్ లీడర్లు మంజుల, శ్రావణి, భగవతి, జ్యోతి తది తరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట : తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్వాడీలు మంగళవారం దున్నపోతుకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు లక్ష్మీదేవి, సుజాత, భారతి తదితరులతో పాటు పెద్దసంఖ్యలో అంగన్వాడీలు పాల్గొన్నారు

లేపాక్షి : స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు 22వ రోజు సమ్మె సందర్భంగా దున్నపోతుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు రాష్ట్రనాయకులు ఓబులు మాట్లాడుతూ అంగన్వాడీలకు కనీసం వేతనం కూడా పెంచడానికి నిధులు లేవంటున్న ప్రభుత్వం విశాఖపట్నంలో అధికారిక భవనాల పేరున కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తోందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, రామచంద్ర, చరణ్, అంగన్వాడీ యూనియన్ నాయకులు ధనలక్ష్మి, భాగ్యమ్మ, రాజమ్మ, శశి, రూప, శివమ్మ, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్ : అంగన్వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారానికి 22వ రోజుకు చేరుకుంది. అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వ మొండి వైఖరిని నిరసిస్తూ ఒంటి కాలిపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. వీరికి మున్సిపల్ కార్మిక సంఘం మద్దతు తెలిపింది. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు మాబున్నీసా, ఎలిజిబెత్ రాణి, చంద్రకళ, లక్ష్మీదేవి, సుశీల, శారద. సుజాత .సీఐటీయూ నాయకులు జి.ఎల్. నరసింహులు, జగన్మోహన్, ముస్తాక్, ఎస్ఎఫ్ఐ నాయకులు బాబ్జాన్ మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ, నాయకులు బాలకష్ణ, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మవరం టౌన్ : అంగన్వాడీలు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేస్తుంటే రాష్ట్రంలో కొందరు మంత్రులు, ఎమ్మెల్యేలు ఒళ్లు బలిసి సమ్మె చేస్తున్నారని మాట్లాడటం పద్ధతికాదని, చిత్తశుద్ధి ఉంటే సీఎంజగన్‌తో మాట్లాడి సమస్యలను పరిష్క రించేలా చర్యలు తీసు కోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్ డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన సమ్మె మంగళవారానికి 22వ రోజుకు చేరింది. అంగన్వాడీల సమస్యలపై బుధవారం కలెక్టర్ కార్యాలయాన్ని దిగ్బందిస్తామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు అయూబ్ ఖాన్, బాలాజీ, అంగన్వాడీలు పాల్గొన్నారు.

పెనుకొండ : తమ సమస్యల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన సమ్మె 22వ రోజువ రోజుకి చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీలు దున్నపోతుకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఇంతియాజ్ మాట్లాడుతూ ప్రభుత్వ తీరుకు నిరసనగా బుధవారం చేపట్టే కలెక్టర్ కార్యాలయం ముట్టడిని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, మండల కార్యదర్శి బాబావలి, చిలమత్తూరు సిఐటియు నాయకులు లక్ష్మినారాయణ, వెంకటేష్, అంగన్వాడీ యూనియన్ నాయకులు జయమ్మ, బావమ్మ, మాబున్నీసా, వరలక్ష్మి, పార్వతమ్మ, సావిత్రమ్మ, శ్యామల గౌరీ, అనిత, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

పరిగి : మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు చేస్తున్న నిరవధిక సమ్మె మంగళవారం కొనసాగింది ఇందులో భాగంగా అంగన్వాడీలు దున్నపోతుకు వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు లింగారెడ్డి, రామాంజినమ్మ, సావిత్రమ్మ పద్మ, శంకరమ్మ, రాధ, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ముదిగుబ్బ : తమ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ అంగన్వాడీలు మంగళవారం బర్రెకు వినతి పత్రం సమర్పించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధ్యక్షురాలు రజియా, అంగన్వాడీలు పాల్గొన్నారు

హిందూపురం : అంగన్వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు ఓబులు డిమాండ్ చేశారు. పట్టణంలోని సద్భవన్ సర్కిల్‌లో అంగన్వాడీలు చేస్తున్న సమ్మెలో ఓబులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రభుత్వం అంగన్వాడీలను పట్టించుకోకుండా కాలయాపన చేయడం అన్యాయం అని విమర్శించారు. చర్చల పేరుతో కాలయాపన చేయకుండా ముఖ్యమంత్రి నేరుగా జోక్యం చేసుకొని అంగన్వాడీల సమస్యలను పరిష్కరించాలన్నారు. నేడు జిల్లా కలెక్టరేట్ కార్యలయం ముందు జరుగుతున్న ఆందోలనకు సిఐటియుతో పాటు సిపిఎం పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రాజప్ప, ప్రవీణ్ కుమార్, అత్తార్ బాబాతో పాటు సిఐటియు నాయులు అంగన్‌వాడి నాయకులు లావణ్య తదితరులు పాల్గొన్నారు.

పోలీసులతో వాగ్వాదం : హిందూపురంలో అంగన్వాడీలు వినూత్న నిరసనకు దిగారు. దున్నపోతుకు సీఎం జగన్ పేరు రాసి వినతి పత్రం అందజేశారు. సమాచారం తెలుసుకున్న స్థానిక పోలీసులు వీరి నిరసనను అడ్డుకొన్నారు. దీంతో పోలీసులకు, అంగన్వాడి వర్కర్లకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దున్నపోతుపై సీఎం జగన్ పేరును చెరిపివేసి ఆందోళనకారులను వెనక్కి పంపారు. వీరి ఆందోళనకు టిడిపి నాయకులు మద్దతు పలికారుళీ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ, అంగన్వాడీ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి లావణ్య, నాయకులు శిరీషా, శైలజ, నాగమ్మ, విజయమ్మ, వరలక్ష్మి, గీతావాణి, భారతీ, రిహానాతో పాటు పెద్ద ఎత్తున అంగన్వాడీలు పాల్గొన్నారు.

నేడు కలెక్టరేట్ వద్ద అంగన్వాడీల నిరసన

పుట్టపర్తి అర్బన్ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్వాడీలు బుధవారం కలెక్టరేట్ ముందు బైఠాయించి నిరసన తెలియజేస్తున్నట్లు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఇంతియాజ్ తెలిపారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. 20 రోజులుగా సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించలేదన్నారు. సమ్మె విరమించకపోతే తగిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించడం దుర్మార్గమన్నారు. తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని అంగన్వాడీలు ప్రజాస్వామ్య పద్ధతులలో నిరసన తెలుపుతున్నారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఈ సమ్మె మరింత ఉధృతంగా చేపట్టడానికి రాష్ట్ర కమిటీ తగిన నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. ప్రభుత్వం కొన్ని సమస్యలపై అంగీకరించినట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రభుత్వం అంగీకరించినవి గతంలో అమలు చేస్తున్నవే అని అన్నారు. బుధవారం జరిగే సమ్మెకు మేధావులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలు మద్దతు తెలపాలని కోరుతున్నామన్నారు.

అక్రమ అరెస్టును నిరసిస్తూ పోలీస్ స్టేషన్ ముట్టడి

ప్రజాశక్తి మడకశిర

అంగన్వాడీల సమస్యల పరిష్కారం కోసం బుధవారం కలెక్టరేట్ ముట్టడికి వెళుతున్న అంగన్వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి శ్రీదేవిని పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు. విషయం తెలుసుకున్న అంగన్వాడీలు స్థానిక పోలీసుస్టేషన్‌ను ముట్టడించారు. ఈసందర్భంగా ఎస్ఐ లోకేష్‌తో వాగ్వాదానికి దిగారు. తమ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా సమ్మె చేస్తున్న వారిని అడ్డుకోవడం ఏ మాత్రం సమంజసం కాదని అంగన్వాడీలు పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు.



స్టేషన్‌ముందు బైఠాయించిన అంగన్వాడీలతో మాట్లాడుతున్న ఎస్ఐ



కదిరిలో ఒంటికాలిపై నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్వాడీలు



హిందూపురంలో దున్నపోతుకు జగన్ బొమ్మ అతికించి నిరసన తెలుపుతున్న నాయకులు, అంగన్వాడీలు

జగనన్న ఆరోగ్య సురక్ష

ముదిగుబ్బ : మండలంలోని అడవి బ్రాహ్మణపల్లి తండా సచివాలయంలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈసందర్భంగా వైద్యులు రోగులను పరీక్షించి వైద్యసేవలందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తిరుమల సేవేనాయక్, సర్పంచి, ఎంపిటిసితో పాటు ఎంపిడిఒ, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

బుక్కపట్నం : జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని సర్పంచి నాగలక్ష్మి రాజు, అగ్రి అడ్వైజర్ చైర్మన్ రమణారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష పథకాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ శ్రీలత గోవర్ధన్ రెడ్డి, వైద్యాధికారులు సునీల్, రాధా ఎంపీడీవో శ్రీనివాసులు, ఇఒఆర్‌డి ఇందిరాబాల, కార్యదర్శి వెంకటేశ్వర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు : మండల పరిధిలోని చాగలేరు పంచాయతీ కేంద్రం లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హిందూపురం మున్సిపల్ చైర్మేన్ ఇంద్రజ హాజరుకాగా జెడ్పీటీసీ అనుషా, ఎంపీటీసీ జగన్ మోహన్ రెడ్డి, సర్పంచి జనార్ధన్ రెడ్డి, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ధనాపురం విద్యార్థిని ప్రతిభ

పరిగి : రాష్ట్రస్థాయి కౌశల్ పోటీల్లో పరిగి మండలం ధనాపురం విద్యార్థిని మంజుల ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు శిక్షణ ఉపాధ్యాయురాలు సుకన్య వెల్లడించారు. శ్రీ సత్యసాయి జిల్లా నుండి రాష్ట్ర స్థాయి ఎంపిక కౌశల్ పోస్టర్ పోటీల్లో పరిగి మండలం ధనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మంజుల పాల్గొనిందన్నారు. ఈ పోటీలను విజయవాడలో నిర్వహించగా మంజుల రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం పొందినట్లు తెలిపారు. 2023 కి సంబంధించి కౌసల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినికి ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రం తో పాటు రూ 3 వేల రూపాయలు నగదును అందజేసినట్లు వివరించారు.



అవార్డు అందుకుంటున్న విద్యార్థిని మంజుల

పరిటాల కుటుంబాన్ని విమర్శించడం తగదు : టిడిపి

ప్రజాశక్తి ధర్మవరం టౌన్

ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ రోజుకో మాట పూటకో అబద్ధం ఆడుతూ నియోజకవర్గ టీడీపీ కార్యకర్తలను అయోమయానికి గురిచేస్తున్నారని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గోనుగుంట్ల విజయ్‌కుమార్ విమర్శించారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గోనుగుంట్ల సూర్యనారాయణకు పరిటాల రవీంద్ర రాజకీయ బిక్ష పెట్టారని ఆ సంగతి ఆయన మర్చిపోకూడదని అన్నారు. రాజకీయ బిక్ష పెట్టిన పరిటాల కుటుంబాన్నే విమర్శిస్తున్నాడంటే ఆయన ఎంత నీచానికి దిగజారాడో అర్థం అవుతోందన్నారు. ఎన్నికల్లో ఆయన అసమర్థతో ఓడిపోయి అది పరిటాల కుటుంబంపై ఆపాదించడం సబబసు కాదని అన్నారు. ఆయన ఏ పార్టీలో ఉన్నావో చెప్పుకోలేని దుస్థితితో ఉన్నాడన్నారు. మరోసారి పరిటాల కుటుంబం గురించి మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు ఫణికుమార్, మద్దిలేటి, గొట్లూరు శీన, తలారి చంద్రమోహన్ బాబు, పోతుకుంట లక్ష్మన్న, మేకల రామాంజినేయులు, రాంపురంశీన, కేశగాళ్లశీన తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో పాల్గొన్న టిడిపి నాయకులు

రాజ్యాధికార సాధనలో బీసీల ఐక్యత అవసరం

ప్రజాశక్తి పుట్టపర్తి క్రైమ్

బీసీలు రాజ్యాధికారం కోసం రాజకీయంగా ఎదగడానికి ఐక్యత అవసరమని బీసీ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని సాయి ఆరామంలో జిల్లా బీసీ సంఘం అధ్యక్షుడు కొట్టాల శ్రీరాములు, గౌరవ అధ్యక్షులు సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో బీసీల ఐక్యత రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రాజకీయంగా బీసీలు ఎదగడానికి రాష్ట్రస్థాయిలో అన్ని జిల్లాలు తిరిగి కమిటీలు వేసి ఈ నెలలోనే భారీగా బహిరంగ సభ ఏర్పాటు చేసి బీసీల సత్తా ఏమిటో తెలుపుతామన్నారు. రాబోయే ఎన్నికలలో బీసీలకు తగిన సీట్లు కేటాయించిన పార్టీకే తమ మద్దతు ఉంటుందన్నారు. బీసీలలో ఎన్నో కులాలు ఉన్నప్పటికీ వారంతా ఐక్యంగా ముందుకు వస్తే రాజ్యాధికారం సాధ్యమే అన్నారు. రాజకీయ చైతన్యం కోసం నాయకులందరూ కృషిచేసి బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు గఫూర్ ఖాన్, బీసీ నాయకులు డాక్టర్ తిరుపతేంద్ర, జిల్లా కార్మికులు కేసాని ఆదినారాయణ, పవన్ కళ్యాణ్, శివప్ప, తలమర్ల కమ్మన్న, మలక వేముల క్రాస్ మంజునాథ్, రమణ, జి. నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి - మడకశిర

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడు తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలుగుదేశం పార్టీ నాయకుడు పూజారి సుధీర్ తెలిపారు. ఈ మేరకు మంగళవారం మల్లె నాయకనహళ్లి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికి తిరిగి టిడిపి రూపొందించిన మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

చెరువులో పడి చిన్నారి మృతి

గుడిబండ : మండల పరిధిలోని ముత్తుకూరు గ్రామానికి చెందిన చిన్నారి జస్విత్ (3) చెరువులో పడి మృతిచెందాడు. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన వివరాలు... గ్రామానికి చెందిన మల్లిఖార్జున కుమారుడు మూడు సంవత్సరాల జస్విత్ మంగళవారం తన తాత నాగలింగాచారి వద్దకు వచ్చాడు. దీంతో ఆయన తన మనువడిని గ్రామంలోని చిరుదుకాణం వద్దకు తీసుకెళ్లి తినుబండారాలు తీసిచ్చి ఇంటికి వెళ్లమని చెప్పాడు. అయితే జస్విత్ ఇంటికి వెళ్లకుండా నేరుగా గ్రామ సమీపంలోని చెరువు వద్దకు వెళ్లాడు. అక్కడ నీటిలో దిగి మునిగిపోయాడు. జస్విత్ కన్పించకపోవటంతో కుటుంబసభ్యులు గాలింపు చర్యలు చేపట్టారు. చిన్నారి చెరువు వైపు వెళ్లినట్లు కొందరు గ్రామస్తులు చెప్పగా వారు అక్కడి వెళ్లగా జస్విత్ మృతదేహం చెరువులో తేలియాడుతూ కన్పించింది. ఈ మేరకు చిన్నారి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



చిన్నారి జస్విత్

మత్తు పదార్థాలకు బానిస కావొద్దు

బత్తలపల్లి : విద్యార్థులు మత్తు, డ్రగ్స్ పదార్థాలకు బానిస కావద్దని బత్తలపల్లి ఎస్ఐ శ్రీనివాసులు సూచించారు. మంగళవారం స్థానిక మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల, సంజీవపురంలోని కెజిబివి గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమైనదన్నారు. ఎంచుకునే మార్గం మంచిదైతే ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. మత్తు పదార్థాలకు డ్రగ్స్ కు అలవాటు పడితే జీవితాలు నాశనం చేసుకోవడంతో పాటు భవిష్యత్ అంధకారంలో ఉంటుందన్నారు. తల్లిదండ్రులకు భారంగా మారుతారన్నారు. అనంతరం పలు అంశాలపైన విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపల్ గుల్జార్ బేగం, మాధవి, ఉపాధ్యాయులతో పాటు ఎఎస్ఐ సోమశేఖర మూర్తి. హెడ్ కానిస్టేబుల్ శ్రీరాములు, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులను ప్రోత్సహించడానికే 'ఆడుదాం ఆంధ్ర'

బత్తలపల్లి : గ్రామీణ ప్రాంతాల్లోని ఉన్న క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడానికే ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని అప్రాచెరువు సర్పంచి మొర్రెడ్డిగారి శారదమ్మ, వైసిపి మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ రాంభూపాల్ రెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని అప్పరాచెరువు ప్రాథమిక పాఠశాల ఆవరణంలో క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ క్రీడా పోటీలను నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని 11 గ్రామ సచివాలయాల పరిధిలో పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఈశ్వరయ్య, సత్యనారాయణరెడ్డి, హరినాథ్, రామచంద్ర. సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు సంక్రాంతి సంబరాలు

పెనుకొండ : పట్టణంలోని గ్లోబల్ జైన్ పాఠశాలలో మంగళవారం ముందస్తు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు అనేక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థుల వేషధారణ, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. పాఠశాల ప్రాంగణం అంతా ముగ్గులతో తీర్చిదిద్దారు. ప్రధానోపాధ్యాయురాలు మంజువాణి చిన్న పిల్లలకు భోగిపళ్ళు పోశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు సాయిసృజన, సాయి శ్రీధర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

న్యాయవాదుల ద్విచక్ర వాహన ర్యాలీ

హిందూపురం : రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి చర్చలు లేకుండా తీసుకొచ్చిన యాజమాన్య చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు ద్విచక్ర వాహన ర్యాలీని చేపట్టారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నాగరాజు, హితయతుల్లా ఖాన్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన ఈ చట్టం వల్ల చిన్న, సన్న కారు రైతులతో పాటు దళిత, గిరిజన, పేద రైతులు తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సుదర్శన్, నాగరాజు రెడ్డి, సిద్దు, రామచంద్రప్ప, ఈశ్వర్, రవికుమార్, మనోహర్, నాగేశ్వరరావు, రమేష్, అబ్దుల్లా, యూసుఫ్, ఉదయ్ సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న న్యాయవాదులు

జాతీయ స్థాయి పోటీలకు కదిరి విద్యార్థులు

కదిరి టౌన్ : జైపూర్ లో ఈ నెల 4, 6తేదీలలో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో జ్ఞాన్ విహర్ యూనివర్సిటీలో జరుగుతున్న జాతీయ స్థాయి పోటీలకు రాష్ట్రం నుంచి కదిరికి చెందిన ఐదుగురు విద్యార్థులు ఎంపికైనట్లు మాస్టర్ షాకీర్ తెలిపారు. లోబ విభాగంలో శ్రీ శాంతినికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుండి అండర్ 11 -27 కేజీ ల విభాగంలో రీదా ముస్కాన్, ఓపెన్ క్యాటగిరిలో మహమ్మద్ కైఫ్, జైన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నుండి అండర్ 14 ఓపెన్ క్యాటగిరిలో మహమ్మద్ కైఫ్,ఆబో 18 -58 కేజీల విభాగంలో చాందిని,ఆబో 18 ఖవాబుకీ కే 4 విభాగంలో పాల్గొంటురన్నారు.

పేద కుటుంబానికి ఆర్థికసాయం

ప్రజాశక్తి కదిరి టౌన్

మండల పరిధిలోని కుమ్మరవాండ్లపల్లి మౌజన్ కొట్రస్ లోఉన్న ముస్లిం యువతి వివాహానికి రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు, వైసిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ హరిప్రసాద్ ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటరమణ, బీసీ సంఘం నాయకులు సంపంగి గోవర్ధన్ వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

శంకరన్న విషయంలో పునరాలోచించాలి : వైసిపి

పెనుకొండ : పెనుకొండ వైసిపి ఎమ్మెల్యే టికెట్ ను మరొక్కసారి శంకర్ నారాయణ కు ఇవ్వాలని ఈ విషయంలో సీఎం జగన్ మోహన్ రెడ్డి పునరాలోచించాలని మండలంలోని ప్రజాప్రతినిధులు, వైసిపి నాయకులు కోరారు. మంగళవారం పట్టణంలోని ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ గీతా రామ్మోహన్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు సూర్యప్రకాష్ రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ నాగలూరు బాబు, సర్పంచులు, నాయకులు తదితరులు మాట్లాడారు. ఎరొక సారి పెనుకొండ ఎమ్మెల్యే టికెట్ శంకర్ నారాయణకే ఇవ్వాలని కోరుతున్నామన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపీపి రామాంజినప్ప, మండల అగ్రి చైర్మెన్ కొండల రాయుడు, నాయకులు శ్యామ్ నాయక్, రాష్ట్ర ఉప్పర కార్పొరేషన్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

ముదిగుబ్బ : మండల పరిధిలోని గుంజేపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సల్లాపురమ్మ ఆలయ నిర్మాణానికి ధర్మవరం నియోజకవర్గ సామాజికవేత్త గడ్డం రాజగోపాల్ విరాళం అందజేశారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఆలయ కమిటీ సభ్యులకు పదివేల రూపాయలు అందజేశారు.